# మిడ్‌నైట్ ఛానెల్

''వాసూ, నీకో విషయం చెప్పాలి, అటురా!'' అన్నాడు కృష్ణమూర్తి.

''ఏంటి బావా, ఏ విషయం?'' అడిగాడు వాసు.

''ఇక్కడ కాదు - అలా బజారుదాకా నడచి వెళ్ళొద్దాం'' అన్నాడు కృష్ణమూర్తి బయటకు దారితీస్తూ.

''ఇప్పుడా? ... బజారుకా?'' ఇబ్బందిగా చూశాడు వాసు - లోపలి గదిలోకి దొంగచూపులు చూస్తూ.

ఆ గదిలో విరజని అలంకరిస్తున్నారు ముత్తయిదువలు. మధ్య మధ్య చెణుకులు విసురుతూ అందరు గొల్లున నవ్వుతుంటే పట్టుచీరల రెపరెపలు, సెంటు పరిమళాల గుభాళింపులు, మామిడాకుల పచ్చి వాసనలు, పిండి వంటల ఘుమఘుమలు - అన్నీ కలగాపులగంగా అక్కడున్న వారి నాసికా పుటాలని, వీనులని మెత్తగా సోకుతున్నాయి.

''అప్పుడే కాదులేవోయ్, ఇంకా 'ఆ' కార్యక్రమానికి గంటన్నరకు పైగా టైముంది. పెళ్ళి కూతురు అన్నగారు ఇలాంటి విషయాల్లో మహా స్ట్రిక్ట్ ... ముహూర్తం మీద గొప్ప గురి! రావోయ్ శోభన పెళ్ళి కొడకా!'' చనువుగా బావమరది రెక్క పుచ్చుకుని బయటకు లాక్కుపోయాడు కృష్ణమూర్తి.

పెళ్ళి పందిట్లో అక్కడక్కడ పలచగా వున్న బంధువులు హడావిడిగా ఏదో మాట్లాడేసుకుంటున్నారు. పెళ్ళి కొచ్చిన బంధువుల్లో ముఖ్యమైన వాళ్ళు మాత్రమే శోభన ముహూర్తానికి ఉండిపోయారు. జ్వాజ్వలమానంగా వెలుగుతున్న ఫ్లోరసెంట్ దీపాలు పెళ్ళి కళను చాటుతున్నాయి.

''ఎందుకు బావా ఇలా తీసుకొచ్చావు?'' రోడ్డు మీదికి వస్తూనే అర్జంటుగా అడిగాడు వాసు. ఆలస్యాన్నే మాత్రం భరించలేక పోతున్నాడని కృష్ణమూర్తి గ్రహించాడు.

అందాల విరజ దేవకన్యలా మెరిసిపోతున్న దృశ్యం కళ్ళ ముందు నుంచి చెదిరిపోవటం లేదు. ఏదో లోకంలో ఉన్నట్టు మత్తుగా ఉన్నాడు వాసు.

''నిన్ను నేనేమీ కొరుక్కుతినెయ్యను లేవయ్యా బాబూ! ఎందుకలా ఆడపిల్లలా నిమిషానికి పది సార్లు మెలికలు తిరిగి పోతావు? చాలా ముఖ్యమైన విషయం మీద పిలిచాను'' అన్నాడు కృష్ణమూర్తి - బావమరిది వంక కొంటెగా చూస్తూ.

వాసు పెళ్ళి కొడుకు గెటప్‌లో కళకళలాడిపోతున్నాడు. ఎర్రగా పొడవుగా, ఎత్తుకు తగ్గ అంగ సౌష్ఠవంతో మగాళ్ళకే ముద్దొచ్చేలా ఉన్నాడు.

కృష్ణమూర్తి వాసు అక్క భర్త. తనకన్నా వయసులో పెద్ద వాడైన కృష్ణమూర్తి దగ్గర చనువు కన్నా భయమే ఎక్కువ వాసుకి.

''వాసూ, ఈ విషయంలో నీకు బొత్తిగా అనుభవం లేదని నాకు తెలుసు. అందుకే నీకు కొంత ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని పిలిచాను.''

వాసు బాగా మొహమాట పడిపోయాడు. బావతో 'ఆ' విషయం గురించి చర్చించటానికి చాలా ఇబ్బందిగా వుంది.

''మొదటి రాత్రి స్త్రీ పురుషులిద్దరికీ గొప్ప టెన్షన్‌గా ఉంటుంది. వారి సెక్స్ జీవితానికి పునాది పడేది ఆ రాత్రే! భార్య పట్ల తను సక్సెస్‌ఫుల్‌గా ప్రవర్తించగలనా అని భర్త; భర్త మనస్తత్వమేమిటో, భర్త తన పట్ల ఎలా ప్రవర్తిస్తాడో తన భావి జీవితం ఎలా వుంటుందో, తను ఎలా నడుచుకోవాలోననే భయంతో భార్య - మానసికంగా నలిగిపోతారు. తర్వాత శారీరకంగా నలిగిపోతారనుకో - అది వేరే విషయం! ... ఇంతకీ ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే...'' కృష్ణమూర్తి బావమరిది ముఖం చూసి చటుక్కున ఆగిపోయాడు.

అప్పటికే వాసు ముఖం ఏదోలా అయిపోయింది. ఇక ఆపై వినటానికి సిద్ధంగా లేనట్టు అతని ముఖ కవళికల్ని బట్టి అర్థం చేసుకున్నాడు కృష్ణమూర్తి.


''బావా, వెళ్దాం. అక్కడ అందరూ ఎదురు చూస్తుంటారు'' అన్నాడు వాసు - గబగబా.

''మరేం ఫరవాలేదోయ్, ఇంకా ఉపోద్ఘాతంలోనే వున్నాను. అసలు సంగతేమిటంటే, మొదటి రాత్రి భార్య పాల గ్లాసుతో గదిలోకి రాగానే ...''

''బావా, ముహూర్తం సమీపిస్తోంది. మనం వెళ్ళకపోతే పెళ్ళి కూతురు అన్న వగయిరా మనల్ని వెతుక్కుంటూ పరుగెత్తుకొచ్చేస్తారు. అసలే ఆ పిల్ల అన్న ముహూర్తాల విషయంలో చాలా స్ట్రిక్ట్ అని నువ్వే చెప్పావు కదా...!''

కృష్ణమూర్తి బావమరిది వంక ఓసారి నిదానంగా చూసి ''నీకు చెప్పాల్సిన అవసరమున్నట్టు లేదు. చాలా తొందర పడుతున్నావు. అంటే ఇంతకు ముందే ఎక్కడో అనుభవం సంపాదించావన్న మాట!'' అన్నాడు.

వాసు కంగారుపడిపోతూ, ''ఛఛ, అలాంటి


స్టార్టింగ్ ట్రబుల్
బొమ్మిడి అచ్చారావు



## అత్యాశకి పోతే

*... ఏదో ఐందన్నట్టుగా ఉంది జుహీచావ్లా పరిస్థితి. ఒక్క గుజరాతీ, మరాఠీ భాషల్లో తప్ప మిగతా అన్ని భాషా చిత్రాల్లోనూ నటించిన జుహీ 'అన్ని భాషల్లో నటించిన నటి'గా పేరు కొట్టేయాలని తెగ ఆరాట పడుతోంది. అందుకే గావల్ను పంజాబీ సిన్మాల్లో రాజబబ్బర్ పక్కన చేస్తోంది. 'రికార్డ్' మాటేమోగానీ ఈ పంజాబీ సిన్మా షూటింగ్‌లో ముఖంపై మట్టిపడి ఓ రకమైన ఎలర్జీ వచ్చింది జుహీకి. పాపం డాక్టర్లు ట్రీట్ చేస్తున్నారు.*

దేం లేదు బావా! నాకెలాంటి అనుభవాలు లేవు'' అన్నాడు.

కృష్ణమూర్తి ఎటూ తేల్చుకోలేక, ''సరే పద మరి! ఎన్నో ముఖ్యమైన విషయాలు అరటిపండు వలిచి చేతిలో పెట్టినట్టు చెప్పాలనుకున్నాను. కాని నువ్వు వినే మూడ్‌లో లేవు. ఒక్కటి మాత్రం గుర్తుంచుకో - ఎట్టి పరిస్థితుల్లోను తొందరపడకు. నిదానమే ప్రధానం'' అన్నాడు.

వాసు బుద్ధిగా తలూపాడు.

ఇద్దరూ ఇంటికి తిరిగొచ్చారు.

వీధిలో నిల్చుని ఆత్రుతగా ఎదురు చూస్తున్న విరజ అన్న వీళ్ళిద్దర్నీ చూసి కుదుటపడ్డాడు.

''అవతల ముహూర్తం మించి పోతుందని పంతులు గారు హడావిడి పడుతున్నారు'' అన్నాడు తన ఎదురు చూపుకు సంజాయిషీ ఇస్తూ.

''మళ్ళీ శోభనానిక్కూడా ఓ ముహూర్తమా? ఈ తంతు ఇప్పట్లో ముగిసేలా లేదు'' అనుకున్నాడు వాసు - ఓరగా అర్ధాంగి వైపు చూస్తూ.

విరజ చాలా బుద్ధిగా పురోహితుడు చెప్పినట్టే వినాయక పూజ, గౌరీ పూజలు చేసుకుంటోంది.

ముళ్ళమీద కూచున్నట్టుంది వాసుకి.

పురోహితుడికి దక్షిణ తాంబూలాలనిప్పించి పంపించేసరికి మరో గంట పైగా పట్టింది. వాసుకి అందరి మీదా చిరాకొచ్చేస్తోంది. చివరికి తన ప్రాణానికి ప్రాణమైన విరజ మీద కూడా! ఆమె పెద్ద వాళ్ళు చెపుతున్న దానికి తందాన పాడుతోంది. తన బాధ నెవరూ అర్థం చేసుకోరేం?

- చివరికెలాగైతేనేం, వాళ్ళిద్దర్నీ గదిలో వదిలేసి అందరూ నిష్క్రమించారు. ఆ క్షణం కోసమే ఎదురు చూస్తున్న వాసు హడావుడిగా లేచి తలుపులు లోపలి నుంచి గడియపెట్టేశాడు.

అతని అవస్థ చూసి ముసిముసిగా నవ్వుకుంటోంది విరజ. అతను చూస్తే బావుండదని పమిట చెంగుచాటున నవ్వును దాచేసుకుంది.

వాసు విరజను సమీపించాడు. ఓసారి ఆమెను ఆపాదమస్తకం పరిశీలనగా చూశాడు. ఇప్పుడు తనని అడ్డుపెట్టే వాళ్ళెవరూ లేరు. తన భార్యని రెండు కళ్ళతోను తనివితీరా చూసుకోవచ్చు. దొంగ చూపులు చూడనక్కర్లేదు.

విరజ తెల్లటి పట్టుచీర కట్టింది. ఎర్రంచు జరీ బోర్డరు - ఆమె శరీర వర్ణంతో పోటీపడుతోంది. చేతులకి ఎర్రటి గాజులు, నుదుట ఎర్రటి తిలకం, చెవులకి ఎర్రటి పోళ్లు పొదిగిన జూకాలు. అరచేతులకు ఎర్రగా పండిన గోరింటాకు. కాళ్ళకు ఎర్రటి పారాణి. చేతి కాళ్ళ గోళ్ళు ఎర్రటి నెయిల్‌పాలిష్‌తో మెరిసిపోతున్నాయి.

'ఏంటీ అంతా డేంజర్ కలర్!' మనసులోనే భయంగా అనుకున్నాడు వాసు.

ఇప్పుడేం చెయ్యాలి? ఆమెనెలా రిసీవ్ చేసుకోవాలి? పెళ్ళికి ముందు తామిద్దరికి ఎలాంటి పరిచయం లేదు. 'లవ్ ఎట్ ఫస్ట్ సైట్' పెళ్ళి చూపుల సమయంలోనే జరిగింది. పెళ్ళి నిశ్చయమయ్యాక మళ్ళీ పెళ్ళి పీటల మీదే ఆమెను చూశాడు.

ఇప్పుడు తను, ఆమె - ఇద్దరేగదిలో. ఎన్ని విషయాలైనా యథేచ్ఛగా మాట్లాడుకోవచ్చు; ఏమైనా చేసుకోవచ్చు. కాని తన కాళ్ళు ముందుకు జరగటం లేదే! తన నోరు పెగలటం లేదే! పోనీ ఆమె అయినా ఏదొకటి మాట్లాడవచ్చును కదా - అలా మౌనంగా నిలబడిపోకపోతే!

తనకి స్నేహితులు తక్కువ. ఉన్న ఒకరిద్దరితోను సెక్స్ విషయాలెప్పుడూ ముచ్చటించుకోలేదు. ఒకవేళ వాళ్ళు మొదలుపెట్టినా తనే ఆ టాపిక్ తుంచేసేవాడు. భార్యాభర్తల మధ్య జరగాల్సిన రహస్య సమాగమాల గురించి పబ్లిగ్గా చర్చించుకోవటం తనకే ఏదోలా ఉండేది.

చర్చించుకుని వున్నా బావుండేది - తనకిప్పుడే స్టార్టింగ్ ట్రబుల్ ఉండేది కాదు. వాసు తనని తాను నిందించుకున్నాడు.

''కాళ్ళు నొప్పులు పుడుతున్నాయి, కూచోవచ్చునా?'' అని అడిగింది విరజ.

వాసు తెల్లబోయి చూశాడామెవంక. ఆమె అడిగింది తననే! ఎంత తీయగా, మెత్తగా అడిగింది ... ఛఛ, తన కన్నా ఆమే ఎంతో మేలు, ధైర్యంగా మాట్లాడింది.

''ఆ ... అహ, కూచో విరజా, కూచో!'' అన్నాడు తనూ ధైర్యంగా మాట్లాడేస్తూ.

విరజ అటు తిరిగి నవ్వుకుంది. మల్లెల కన్నా తెల్లగా వున్న మల్లెల పరుపు మీద కూచున్న విరజ - విరబూసిన విరజాజుల గుత్తిలాగా కనిపించింది వాసుకి.

వాసు మెల్లగా పక్క దగ్గరకు నడిచి ఆమె పక్కనే కూచున్నాడు. ఆమె వైపు చూడటానికిప్పుడు ధైర్యం చాలటం లేదు. మరీ అంత సమీపంగా పీటల మీద కూచున్నాడు గాని - అది, వందలాది పెళ్ళి పెద్దల మధ్య! ఇప్పుడు ఏకాంతం!

ఆమె ఒంటిమీది నుంచి వస్తున్న ఖరీదైన స్ప్రే పరిమళం అతని నాసికాపుటానికి మత్తుగా సోకుతోంది. ఆమెని తాకీతాకనట్టు కూచున్నాడు. ఆమె ఓ అపురూపమైన గాజుబొమ్మలా, ముట్టుకుంటేనే కందిపోయే అపరంజి బొమ్మలా కనిపిస్తోందతనికి.

విరజ క్రీగంట అతని అవస్థ గమనిస్తూనేఉంది. అయినా ఏమీ మాట్లాడకుండా నేల చూపులు చూస్తూ కూచుంది.

''ఉక్కగా వుంది... కదూ!...'' అన్నాడు వాసు ఏం మాట్లాడాలో తోచక.

విరజ నవ్వుతూ లేచి ఫ్యాన్ ఆన్ చేసింది. సీలింగ్ ఫ్యాన్ ఫుల్‌స్పీడందుకుంది.

''అబ్బ, చలిగా వుంది...'' అన్నాడు వాసు.

విరజ మళ్ళీ లేచి రెగ్యులేటర్‌ని రెండులో పెట్టింది. మెల్లగా రెక్కలు తిరుగుతున్నాయి.

వాసు ఆమెనే తదేకంగా చూస్తున్నాడు. చూస్తు న్న కొద్దీ అతనిలో ధైర్యం చోటు చేసుకుంటోంది. ఇది తమ మొదటి రాత్రి. ఇలా తను చేతులు ముడుచుకుని కూచోకూడదు. ఏదో చెయ్యాలి, ముందుకు వెళ్ళాలి. కాని ఎలా చొరవ తీసుకోవాలో అర్థం కావటం లేదు. కృష్ణమూర్తి బావ ఈ సంగతే తనతో మాట్లాడబోతే, గొప్పగా మాట తప్పించాడు పాపం, బావ చెప్పేదేమిటో వింటే తనకీ తిప్పలుండేవి కాదు.

''పాలు తీసుకు రాలేదా?'' మెల్లగా ఆమెను అనుకుంటూ అడిగాడు వాసు.

విరజ భుజమీ్మదుగా తలతిప్పి అతని కళ్ళలోకి చూసింది. ఆమె చూపుల్లోని చురుకుదనం, అనురాగం అతన్ని సూటిగా తాకాయి. ఆమె ఎంత ధైర్యంగా, చనువుగా తనని చూస్తోంది?! తనకాధైర్యం ఎందుకు లేదు? ఛఛ, మగపుట్టుక పుట్టి మగజాతికే అవమానం కలిగేలా ప్రవర్తిస్తున్నాడు.

''ఉహు! ఈసారి విజృంభించాలి'' మనసులో గట్టిగా నిర్ణయించుకున్నాడు వాసు.

''పాలెందుకు? అదంతా పాత పద్ధతి! ఫ్రిజ్‌లో కూల్‌డ్రింక్స్ ఉన్నాయి. యాపిల్స్, ద్రాక్ష, ఆరంజ్, బనానాస్ ఉన్నాయి. బాదంఖీర్, ఐస్‌క్రీం ఉన్నాయి. మిల్క్‌-ఫుడ్స్ ఉన్నాయి. ఫ్రూట్ సలాడ్ వుంది. ఏం తీసుకుంటారు?'' అడిగింది - గదిలో మూలగా ఉన్న ఫ్రిజ్ దగ్గరకు వెళ్ళిన విరజ.

''ఊ, ఉహూ, ఇప్పుడేం వద్దు. అవసరమైతే అడుగుతాను. నువ్విలా వచ్చి కూచో!'' ధైర్యంగా అన్నాడు వాసు... ఫరవాలేదు, తనకి బెరుకు కొత్తదనం పోతున్నయి.

''గుడ్! ... ప్రొసీడ్!'' అన్నాడు వాసులోని మగాడు.

విరజ మల్లెలతో కుట్టిన జడను భుజమీ్మది నుంచి తిప్పి గుండెల మీద వేసుకుంది. మల్లెల పరిమళం - ఇంటిమేట్ స్ప్రే పరిమళాన్ని డామినేట్ చేస్తూ - గుప్పుమన్నది.

పక్క మీది నుంచి లేచి విరజను సమీపించాడు వాసు. ధైర్యంగా ఆమె కళ్ళలోకి చూస్తూ, ఆమె భుజాల మీద రెండు చేతులు ఆన్చి గుచ్చి పట్టుకున్నాడు. కాని చేతులు విపరీతంగా వణికిపోతున్నాయి. అతని చేతుల మీద తన చేతులుంచిన విరజకి ఆ వణుకు ఓ కొత్త నిజాన్ని చెప్పింది.

తన భర్తకి గతంలో స్త్రీ అనుభవం లేదు. నిస్సందేహంగా, అతని జీవితంలో అడుగుపెట్టిన తొలి స్త్రీ తనే! ఆమెకి చాలా గర్వంగా, ఆనందంగా అనిపించింది.

మృదువుగా అతని గుండెలమీద తల ఆన్చి విశాలమైన అతని ఛాతీ మీదుగా ముఖంలోకి చూసింది.

వాసుకి వణుకు తగ్గింది. ఆమెని జాగ్రత్తగా పొదివి పట్టుకుని మంచం దగ్గరకు నడిపించాడు. అతనికి చాలా థ్రిల్లింగ్‌గా, ఎక్సయిటింగ్‌గా వుంది. అతనిలోని మగాడు చాలా గర్వంగా ఫీలవుతున్నాడు.

వాసు ఆమెను పక్కమీద కూచోబెట్టాడు. ఆమెను గట్టిగా గుండెలకు హత్తుకున్నాడు. గుండె నూట నలభైసార్లు కొట్టుకుంటోంది నిమిషానికి! ఒళ్ళంతా చెమటల్లు పోస్తున్నాయి. నాలుక పొడారిపోతోంది. వణుకు వెన్నెముక నుంచి శరీరమంతా పాకుతోంది.


వాసులోని మగాడు హడావుడి పెడుతున్నాడు. వాసు ఆమెనలాగే పొదివిపట్టుకుని పరుపుమీద వాలబోయాడు.

'కాసేపేదైనా మాట్లాడుకుందామండీ!' అన్నది విరజ మృదువుగా అతన్ని వారిస్తూ.

వాసు తన ప్రయత్నాన్ని వాయిదా వేసుకున్నాడు. అవును, తను మరీ తొందరపడిపోతున్నాడు. ముందు ఏమైనా మాట్లాడుకుని ఒకరినొకరు బాగా అర్థం చేసుకుని అప్పుడు 'అందుకు' ఉపక్రమించవచ్చు.

''ఎంతవరకు చదువుకున్నావు?'' అడిగాడు వాసు.

'ఇంతకన్నా గొప్ప ప్రశ్న దొరకలేదా మహానుభావా!?' అనుకున్నది విరజ మనసులో.




''మీకు తెలుసుగా! డిగ్రీ పూర్తి చేశాను. మీరు చదవమంటే పైచదువులకు వెళ్తాను'' అన్నది విరజ.

ఆమె డిగ్రీ చదివిందని తనకు తెలుసు. కాని ఏం మాట్లాడాలో తట్టక ఆ ప్రశ్న వేశాడు. ఏం అడగాలి?

''ఈ ఫ్రిజ్ ఎంతకి కొన్నారు?'' అడిగాడు వాసు.


చిరాకొచ్చినా ఆపుకుని, 'పన్నెండు వేలు. దీన్ని మన కిచ్చేస్తున్నారు నాన్నగారు. మనింటికి తీసుకుపోదాం' అన్నది.

'నాకు నిద్రొస్తోంది' అన్నాడు వాసు ఆమెవైపు తమకంగా చూస్తూ.

''ఛ, అప్పుడే ఏం నిద్ర? ఈ రాత్రంతా మనం నిద్రపోకూడదు'' అన్నది ఓరగా చూస్తూ విరజ.

''మరేం చెయ్యను? నువ్వేమో ఏమైనా మాట్లాడుకుందామంటావు. నాకేం మాట్లాడాలో ఎలా మాట్లాడాలో తెలీదు'' అన్నాడు.

విరజ అతనివైపు సూటిగా, నిదానంగా చూసింది. భర్త గురించి ఎన్నో విషయాలు అడగాలనుకుంది. అతని ఉద్యోగం గురించి స్నేహితుల గురించి అతని అలవాట్ల గురించి, అభిరుచుల గురించి - ఎన్నో అడగాలనుకుంది. ఒకరినొకరు బాగా అర్థం చేసుకోవటానికి ఈ విషయాలన్నీ తెలుసుకోవటం చాలా అవసరమని ఆమె ఉద్దేశం. కాని వాసుకి ఆ ధ్యాసే లేదు. ఏదో సంబంధంలేని ప్రస్తావన, అక్కరలేని సంభాషణ చేస్తున్నాడే తప్ప తనలా ఆలోచించటం లేదు. పోనీ, అతని కోరిక




తీరిన తర్వాతనే మిగతా విషయాలు చూసుకోవచ్చు ననే నిశ్చయానికి వచ్చింది.

తనకు అత్యంత ఆప్తురాలైన స్నేహితురాలు అప్లర్ణ పెళ్ళికి వచ్చి ఈ రోజు వరకు ఉండిపోయింది. ఆమె చెప్పిన సంగతులు గుర్తొచ్చాయి విరజకు.

అప్లర్ణ తన తొలిరాత్రి ముచ్చట్లు విరజకు పూసగుచ్చినట్టు చెప్పింది. చెప్పే అప్లర్ణకు లేని సిగ్గు వింటున్న విరజకు విపరీతంగా వచ్చింది. వినకూడ దనుకుంటూనే శ్రద్ధగా విన్నది. నూటికి తొంభై మంది మగాళ్ళు మొదటి రాత్రి భార్యతో సరదాగా మాట్లాడటానికన్నా అనుభవం కోసమే అర్రులు చాస్తారని చెప్పింది. వాళ్ళ ముచ్చట తీరినాక నాన్ స్టాప్‌గా ఎన్నో విషయాలు మాట్లాడుతారని తమ గురించి అతిశయాలు చెప్పుకుంటారని అప్లర్ణ చెప్పింది. ముందు వాళ్ళ చర్యలకు అడ్డు చెపితే వాళ్ళకు అకారణంగా కోపం తెప్పించినట్లవుతుం దని, ఎలాంటి అడ్డుచెప్పకూడదని హితవుచెప్పింది.

చివరన ''నీ మొగుడు చూడబోతే అమాయ కుడిలా ఉన్నాడు. ప్రేమ పాఠాలు నువ్వే నేర్పు కోవాలేమో చూడు. బొత్తిగా పూర్వానుభవం లేని వాడిలా కనిపిస్తున్నాడు. జాగ్రత్తగా హేండిల్‌చెయ్యి. గుడ్‌లక్!'' చెప్పింది అప్లర్ణ.

నవ్వుతూ భర్తవంక చూసింది విరజ. అతను ఆమె సౌందర్యాన్ని తదేక దీక్షతో చూస్తున్నాడు. అంతక్రితం ఆమె భుజాలు పట్టుకున్నప్పుడు అతను వణికిపోవటం గుర్తొచ్చింది విరజకు.

''పోనీ, ఏమీ మాట్లాడక పోయినా ఫరవా లేదు. ఏం చెయ్యాలనుకుంటున్నారో కానివ్వండి'' అన్నది విరజ. ఆమె కళ్ళలో ఆహ్వానం.

వాసు ఆమెను ధైర్యంగా దగ్గరకు లాక్కుని బుగ్గల మీద ముద్దు పెట్టుకున్నాడు. విరజ నవ్వు కుంటూ పెదాలనందించింది. సున్నితంగా ఆమె పెదాల మీద అంటీ అంటనట్టు ముద్దు పెట్టుకుని అంతలోనే ఏదో తప్పు చేసిన వాడిలా ఆమె వంక చూశాడు. ఆమె కళ్ళల్లో కనిపించిన ప్రోత్సాహం చూసి ఉత్సాహం తెచ్చుకున్నాడు. ఆమెను మృదు వుగా కౌగలించుకున్నాడు.

అతని చర్యలకు పులకించిపోతూ, అతన్ని ఎడ్యుకేట్ చేయటంలో తన వంతు పాత్ర నిర్వ హిస్తూనే వుంది విరజ.

వాసు ఆమెను మంచం మీద పరుండజేసితనూ ఆమె పక్కనే పడుకున్నాడు. ఆమెను బలంగా తన గుండెలకు హత్తుకుని ఆమె సమున్నత వక్షస్థలంపై ముఖాన్ని సున్నితంగా ఆనించాడు.

విరజ మెల్లిగా చీర తొలగించింది. రెండు చేతులతోను అతని ముఖాన్ని గుండెలకు హత్తు కుంది. వాసు ఉక్కిరిబిక్కిరై పోయాడు. అతనిలో కోరిక రగులుతోంది. విరజలో పులకింతలు మొదలై శరీరమంతా తీయటి బాధ అలముకుంటోంది. గుండెల మీది ఆచ్ఛాదనలను తొలగించింది.

''వద్దు, వద్దు ... వాటినలాగే వుంచు, తీసె య్యకు!'' అన్నాడు కంగారుగా వాసు. విరజ తన ప్రయత్నం మానలేదు.

ఎన్నడు ఏ స్త్రీ వక్ష సంపదను నగ్నంగా చూడని వాసు ఆమె అందాల మీది నుంచి దృష్టి మరల్చుకో లేకపోయాడు. అతనిలో భయంతోపాటు, మరికాస్త ముందుకు సాగాలన్న కోరిక కూడా తలెత్తింది.

విరజ అతని చేతుల్ని తన పొత్తి కడుపు మీదికి లాక్కుంది. మెత్తని ఆమె నాభి ప్రదేశం మీద అతని చేతులు నర్తించాయి. చటుక్కున చేతులు వెనక్కు తీసేసుకున్నాడు. కోరిక మాత్రం క్షణక్షణానికి థర్మామీటరు రీడింగ్‌లా పెరిగిపోతోంది.

ఎప్పుడు తొలగించిందో గాని, విరజ తన శరీరం మీది ఆచ్ఛాదనల్ని పూర్తిగా తొలగించింది.

ఒక్కసారిగా పాలరాయిలా తెల్లగా నున్నగా ఆరోగ్యంగా మెరిసిపోతున్న ఆమె సహజ సౌంద ర్యాన్ని చూడగానే షాకయ్యాడు వాసు.

''అయ్యో, అదేంటి, దీపం తీసెయ్యనా?...'' అంటూ ఆమె సమాధానం కోసం చూడకుండా లైట్ తీసేశాడు వాసు.

అతన్ని రెండు చేతులతోను బంధించి తన మీదకు లాక్కుంది విరజ.

రెండు శరీరాల మధ్య గాలికూడా చొరటానికి భయపడింది. మెత్తని ఆమె శరీరం తన శరీరానికి తగలగానే ఒక్కసారిగా వాసు ఆమెను బలంగా చుట్టే సి ఆమె శరీరమంతా ఆర్తిగా కోరికగా స్పృశిస్తూ ముద్దుల ముద్రలు వేశాడు.

విరజ శరీరం చిగురాకులా వణికిపోయింది. అతని జుత్తు లోనికి చేతిని పోనిచ్చి బలంగా జుత్తు పీకింది. వాసులో అంతదాకా ఉన్న బెరుకు, కొత్త దనం ఇప్పుడు పూర్తిగా తొలగిపోయాయి. మెల్లగా ఆమె నాక్రమించుకున్నాడు. విరజ అతని ఛాతీమీద ముద్దుపెట్టుకుంది. అతనిలో డైనమెట్ పేలింది. ఆమె అతని కనుగుణంగా కదులుతూ అతనిలో జ్వాలను రగిల్చింది. ఆ తర్వాత ఆమె కూడా అతను రగిలించిన వేడిలో కొవ్వొత్తిలా కరిగిపోతూ అతని చర్యలకు ప్రతిస్పందిస్తూ అతనిని తనలో ఐక్యం చేసుకుంటుంటే, రెట్టించిన ఉత్సాహంతో తుఫానులా చెలరేగి, సుడిగాలిగా ఆమెను పూర్తిగా చుట్టేశాడు వాసు.

ఇద్దరూ సేదతీరాక - తనను ఎడ్యుకేట్ చేసి అమూల్యమైన సలహా ఇచ్చి ఆదుకున్న అప్లర్ణకు మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకుంది విరజ.

మరో అరగంట తర్వాత ఏమాత్రం స్టార్టింగ్ ట్రబుల్ లేకుండా తన మీదికి దాడి చేస్తున్న భర్తను వారించే ప్రయత్నం చేయలేదు విరజ.